రిపోర్టర్లు కావలెను

తొలి సమయం

తెలుగులో రాయగల సమర్ధత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 318 శనివారం 06-12-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


# తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా, ఎవరితోనైనా మాట్లాడతా

తెలంగాణ వస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు ఆశించారని, కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదని, పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క విమానాశ్రయాన్ని కూడా సాధించలేదని ఆయన విమర్శలు గుప్పించారు. ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.




- వరంగల్ జిల్లా నర్సంపేటలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- రూ.532 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన -
- ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగం

ఓటునే ఆయుధంగా మార్చి గడీల పాలన కూల్చారు : వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారని రేవంత్ రెడ్డి కొనియాడారు. కాకతీయ విశ్వవిద్యాలయం పోరాటాలు ఎప్పుడూ సూర్తినిస్తాయని తెలిపారు. తెలంగాణ వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని వరంగల్ జిల్లా ప్రజలు ఆశించారని, కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మీ ఓటునే ఆయుధంగా మార్చి గడీల పాలనను కూల్చారని ప్రజలను ప్రశంసించారు.

ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతోందని రేవంత్ రెడ్డి వివరించారు. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టే అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం మాత్రం రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని ఆనాటి సీఎం దుష్ప్రచారం చేశారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రైతు బంధు బంద్ అవుతుందని


మిగతా 2లో



## భారత్ తటస్థంగా ఉండదు- మేం శాంతికే సపోర్ట్ చేస్తాం: ప్రధాని మోదీ

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ తటస్థంగా లేదని, శాంతివైపు ఉందని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం అన్నారు. 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సు సందరరేగా జరిగిన చర్చలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ ఈ విషయాన్ని చెప్పారు. కేవలం చర్చలు, దౌత్యం ద్వారా ఈ వివాదం ముగియాలని ఆయన పేర్కొన్నారు. శాంతియుత పరిష్కారానికి భారత్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు.మరోవైపు భారత్-రష్యా సంబంధాలు విశ్వాసంపై ఆధారపడి ఉన్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. హైదరాబాద్‌హౌజ్‌లో ప్రధాని నరేంద్రమోదీ-పుతిన్ భేటీ అయ్యారు. ఇరు దేశాల ప్రతినిధి బ ృందాలు సైతం సమావేశానికి హాజరయ్యారు. ఈ సందరరేగా ఉక్రెయిన్ యుద్ధం గురించి మోదీకి పుతిన్ వివరించారు. ఈ సందరరేగానే శాంతి మాత్రమే సమస్యకు పరిష్కారమని పుతిన్‌కు మోదీ స్పష్టంచేశారు. అయితే తాము ఉక్రెయిన్‌తో సంధి ఒప్పందం చేసుకోవాలని యత్నిస్తున్నామని, శాంతి పరిష్కార మార్గాలన్నిటినీ అన్వేషిస్తున్నామని పుతిన్ చెప్పారు. బహుళ ధ్రువ ప్రపంచం కోసం పనిచేస్తామని వివరించారు. సాంకేతికత, క ృత్రిమమేధ, అంతరిక్ష రంగాల్లో కలిసి పనిచేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పుతిన్ వెల్లడించారు.రష్యా-ఉక్రెయిన్ మధ్య గత నాలుగేళ్లుగా యుద్ధం కొనసాగుతూనే ఉంది. దీని రష్యాపై పశ్చిమ దేశాలు అనేక ఆంక్షలు విధించాయి. కానీ చైనా, రష్యాకు అండగా నిలవగా, భారత్ మాత్రం శాంతిని కోరుకుంటోంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధం ముగింపునకు శాంతి ఒప్పందాన్ని కుదర్చడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పుతిన్ భారత్ పర్యటనకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.
పుతిన్ రాక సందరరేగా మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యాను భారతదేశానికి 'నిజమైన స్నేహితుడు' అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా

మిగతా 2లో



## వికసిత్ భారత్‌కు అవసరమైన ప్రతీ సహకారం అందిస్తాం:

ద్వైపాక్షిక భేటీలో పుతిన్

ఇరుదేశాల వాణిజ్యం 64 బిలియన్ డాలర్ల నుంచి వంద బిలియన్ డాలర్లకు పెరగాలని ఆకాంక్ష

: భారత్- రష్యా స్నేహసంబంధాలకు చారిత్రక నేపథ్యం ఉందని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ద్వైపాక్షిక భేటీలో ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మోదీ, తాను చర్చించామని చెప్పారు. భారత్‌కు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తామని పుతిన్ హామీ ఇచ్చారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో భాగంగా ఆయిల్, గ్యాస్, బొగ్గు అన్నింటినీ సరఫరా చేస్తామని వెల్లడించారు. వికసిత్ భారత్‌కు అవసరమైన ప్రతీ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. భారత ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్ ప్రసంగించారు."ఇంధన రంగంలో కూడా విజయవంతమైన భాగస్వామ్యం ఉంది. భారత ఇంధన రంగం అభివ ృద్ధికి ఆయిల్, గ్యాస్, బొగ్గుతో సహా అవసరమయ్యే అన్నింటిని సరఫరా చేయడానికి మేము భారత్‌తో వ్యాపార భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. వేగంగా ఎకానమీ వ ృద్ధి చెందుతున్న భారత్‌కు అంతరాయం లేకుండా ఇంధన సరఫరాను కొనసాగించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. మేము అతిపెద్ద భారత అణు విద్యుత్ కేంద్రాన్ని నిర్మించే ప్రాజెక్టుపై పని చేస్తున్నాం. ఇప్పటికే ఆరు రియాక్టర్లలో మూడింటిని ఇంధన నెట్‌వర్క్‌కు అనుసంధానించాం. మీతో సంతోషంగా ఒకటి పంచుకోవాలని

## హిడ్మా హత్యకు ఆ నలుగురే కారణం: మావోయిస్టుల సంచలన లేఖ



హిడ్మాది పక్కా హత్య అని మావోయిస్టుల లేఖ

దేవ్ జీ సమాచారం ఇవ్వలేదని స్పష్టం చేసిన పార్టీ

విజయవాడ వ్యాపారుల వల్లే హిడ్మా హత్య జరిగిందని వెల్లడి

మావోయిస్టు అగ్రనేత హిడ్మా మ ృతిపై ఆ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డీకేఎస్‌జడ్‌సీ) సంచలన విషయాలు వెల్లడించింది. కమిటీ కార్యదర్శి వికల్ప్ పేరుతో విడుదల చేసిన ఓ లేఖలో, హిడ్మాది ఎన్‌కౌంటర్ కాదని, అది పక్కా ప్రణాళికతో చేసిన హత్యేనని ఆరోపించింది. హిడ్మా ఆచూకీని దేవ్ జీ పోలీసులకు చెప్పారన్న వార్తలను పార్టీ తీవ్రంగా ఖండించింది."దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి మాతోనే ఉన్నారు. వారు లొంగిపోయేందుకు

మిగతా 2లో

## నా కొడుకైనా తప్పు చేస్తే శిక్ష తప్పదు: మంత్రి పొంగులేటి



తప్పు చేస్తే తన కుమారుడైనా శిక్షకు అర్హుడేనని, చట్టం ముందు అందరూ సమానమేనని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తన కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై నమోదైన భూ వివాదం కేసుకు సంబంధించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కొంతకాలం క్రితం, ప్రైవేటు వ్యక్తులకు చెందిన భూమిలోకి జేసీబీలతో ప్రవేశించి కూల్చివేతలకు పాల్పడ్డారనే ఆరోపణలతో రాఘవ కన్‌స్ట్రక్షన్‌పై

మిగతా 2లో



## ఈశ్వర్ మరణానికి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కారణం: కేటీఆర్ ఆరోపణ

-బీసీ రిజర్వేషన్ల పేరిట రేవంత్ రెడ్డి దారుణ మోసం చేశారన్న కేటీఆర్

-బీసీ రిజర్వేషన్ల విషయంలో ఇచ్చిన హామీకు కాంగ్రెస్ తూట్లు పొడిచిందని విమర్శ

2



## దేవాలయాల సంపద దేవుడిదే.. బ్యాంకులకు వాడొద్దు:

-సుప్రీంకోర్టు సంచలన తీర్పు

-గుడి డబ్బును సహకార బ్యాంకుల కోసం వాడరాదని ఆదేశం

-కేరళ హైకోర్టు తీర్పును సమర్ధించిన సర్వోన్నత న్యాయస్థానం

-ప్రజల నమ్మకాన్ని బ్యాంకులు చూరగొనాలని జస్టిస్ సూర్యకాంత్ హితవు

దేవాలయాల ఆస్తులు, సంపదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం ఒక సంచలన తీర్పు వెలువరించింది. ఆలయాల సంపద దేవుడికే చెందుతుందని, దాన్ని సహకార బ్యాంకుల మనుగడ కోసం వినియోగించరాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ విషయంలో కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్ధిస్తూ ఈ ఆదేశాలు

మిగతా 2లో

# తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా, ఎవరితోనైనా మాట్లాడతా

ప్రజలను బెదిరించారన్నారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యిందని రేవంత్ రెడ్డి తెలిపారు.తెలంగాణ అభివ ృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా, ఎవరితోనైనా మాట్లాడతా: సీఎం (%జుంఎ)
%"వరంగల్ విమానాశ్రయం కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడు ప్రయత్నించలేదు. పదేళ్ల రాష్ట్రాన్ని పరిపాలించి కొత్తగా ఒక్క ఎయిర్‌పోర్టును కూడా సాధించలేదు. మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం ఇచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు మాత్రమే మనకు దిక్కు. హైదరాబాద్‌లో కనిపించే వ ృద్ధి వరంగల్‌లోనూ ఉండాలని నిర[illegible]యించాం. మామునూరు ఎయిర్‌పోర్టుకు త్వరలోనే భూసేకరణ పూర్తి చేస్తాం. వచ్చే మార్చిలో మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణపనులు ప్రారంభం అవుతాయి"- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి
3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం : వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్ పార్టీకి మాత్రమేనని రేవంత్ రెడ్డి వివరించారు. గత సీజన్‌లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లను రైతు భరోసా కింద అన్నదాతలకు ఇచ్చామన్నారు. ఈ దేశంలో వరి అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని వివరించారు. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామని ఆయన పునరుదాటించారు.గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని ఇస్తున్నామన్నారు. రేషన్ కార్డుల్లో కొత్తవారికి చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించామన్న రేవంత్ రెడ్డి, సన్నబియ్యం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నామని అన్నారు. తెలంగాణ అభివ ృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా ఎవరితోనైనా మాట్లాడతానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అందరూ అండగా నిలిస్తే దిల్లీనైనా ఢీకొడతానని అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో పర్యటించి, అభివ ృద్ధి పనులపై వరాల జల్లు కురిపించారు. ఈరోజు ఆయన రూ.532.24 కోట్ల విలువైన పలు అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.
సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన పనులలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, రూ.26 కోట్లతో నర్సింగ్ కాలేజీ, పలు రోడ్ల విస్తరణ పనులు ఉన్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు ఫాంహౌస్‌లు కట్టుకున్నారు, విమానాలు కొన్నారు కానీ, ఉద్యమగడ్డ వరంగల్‌కు ఏమీ చేయలేదు. వారు ఆస్తులు సంపాదించుకున్నారు తప్ప ఈ ప్రాంత అభివ ృద్ధిని గాలికొదిలేశారు" అని ఆయన మండిపడ్డారు.

# భారత్ తటస్థంగా ఉండదు మేం శాంతికే సపోర్ట్ చేస్తాం: ప్రధాని మోదీ

రాజకీయ గందరగోళం ఏర్పడిన వేళ, ఇరుదేశాల మధ్య ఉండాల్సిన పరస్పర విశ్వాసం ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు."ఉక్రెయిన్ తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి, మేము నిరంతరం మాట్లాడుతూనే ఉన్నాం. మీరు నిజమైన స్నేహితుడిగా, ప్రతి విషయాన్ని మాకు తెలియజేస్తున్నారు. నమ్మకం గొప్ప బలమని నేను నమ్ముతున్నాను. కేవలం శాంతి మార్గంలోనే దేశాల సంక్షేమం ఉంటుంది. మనం కలిసి ఈ ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దాం" అని ప్రధాని మోదీ అన్నారు.రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో జరిగిన సమావేశంలో మోదీ మాట్లాడుతూ, "కొవిడ్ నుంచి ఇప్పటి వరకు ప్రపంచం అనేక సంక్షోభాలను ఎదుర్కొంది. అతి త్వరలో ఈ ప్రపంచం ఆందోళనల నుంచి విముక్తి పొందుతుందని, ప్రపంచం సరైన దిశలో వెళ్తుందని ఆశిస్తున్నాను" అని మోదీ అన్నారు.
వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడుతూ, "ముందుగా నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధం గురించి నేను వివరంగా చెప్తాను. శాంతి ఒప్పందం కోసం అమెరికాతో సహా మరికొందరు భాగస్వాములతో చర్చలు జరుపుతున్నాం. ఈ యుద్ధానికి ఒక పరిష్కారం కనుగొనేందుకు మీరు చూపిన శ్రద్ధకు ధన్యవాదాలు. వాస్తవానికి ఇక్కడ శాంతి గురించిన పదాలు ముఖ్యం కాదు. సారాంశమే ప్రధానం. మేము దానిని నిజంగా అప్రిసియేట్ చేస్తాం" అని అన్నారు. కాగా, మోదీ-పుతిన్ గత 11 ఏళ్లలో ఏకంగా 19 సార్లు సమావేశమయ్యారు. వీరి హయాంలో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు మరింత పటిష్టమయ్యాయని విశ్లేషకులు చెబుతున్నారు.భారత్-రష్యాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను పెంచే లక్ష్యంతో 2030 ఆర్థిక సహకార కార్యక్రమానికి ఇరుదేశాలు అంగీకరించినట్లు ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. ఈ రోడ్‌మ్యాప్ ఇరుదేశాల మధ్య ప్రాధాన్య రంగాలు, దీరెకాలిక ఆర్థిక సంబంధాల వ ృద్ధిలో వేగం పెంచుతుందని చెప్పారు. పుతిన్ భారత పర్యటన నేపథ్యంలో ప్రధాని మోదీ ఆయనతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరుదేశాల మధ్య మార్కెట్లకు ద్వారాలు తెరవటం, వాణిజ్యం పెంచేందుకు వీలుగా త్వరగా స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయటంపై చర్చించారు. ఇరుదేశాల మధ్య సంబంధాలకు సంబంధించిన అన్ని అంశాలపై చర్చించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ఇరుదేశాలు పలు కీలక ఒప్పందాలు చేసుకున్నాయి. వలసలు, మొబిలిటీ, వైద్యం, ఆహార భద్రత, ఓడరేవులు, షిప్పింగ్ రంగంలో సహకారంపై ఒప్పందం చేసుకున్నాయి. ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ సమక్షంలో ఇరుదేశాలకు చెందిన ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు చేశారు. అనంతరం ఇరువురు కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.భారత్-రష్యా మధ్య మైత్రి ఎనిమిది దశాబ్దాలకుపైగా ధ ృవనక్షత్రంలా స్థిరంగా ఉందని ప్రధాని మోదీ తెలిపారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు పరస్పర గౌరవం, నమ్మకంతో ఎల్లప్పుడూ కాలపరీక్షకు నిలిచాయన్నారు. భారత్-రష్యా బిజినెస్ ఫోరంలో భారత్ యాక్టివ్‌గా పాల్గొంటుందని చెప్పారు. ఈ వేదిక ఇరుదేశాల పరిశ్రమల్లో సహ-ఉత్పత్తి, సహ-నూతన కార్యక్రమాలను బలోపేతం చేస్తుందని ప్రధాని చెప్పారు.
"గత 8 దశాబ్దాలుగా ప్రపంచం అనేక ఒడిదుడుకులను చూసింది. మానవత్వం అనేక సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొంది. వీటన్నింటి మధ్య భారత్-రష్యా స్నేహం ధ్రువ నక్షత్రంలా స్థిరంగా ఉంది. పరస్పర గౌరవం, లోతైన విశ్వాసం వల్ల నిర్మితమైన ఈ సంబంధం, కాలం విసిరిన ప్రతి సవాల్‌కు వ్యతిరేకంగా ద ృఢంగా నిలబడింది. ఇప్పుడు ఈ సంబంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు అన్ని అంశాలను చర్చించాం. ఓడల నిర్మాణంలో మా లోతైన సహకారం మేకిన్ ఇండియాను బలోపేతం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఉద్యోగాలు, నైపుణ్యాలు, ప్రాంతీయ కనెక్టివిటీని పెంచే మా విన్-విన్ సహకారానికి మరికొన్ని అదుతేమైన ఉదాహరణలు. భారత్-రష్యా భాగస్వామ్యానికి ఇంధన భద్రత మూల స్తంభంగా ఉంది. పౌర అణుశక్తిలో మా దశాబ్దాల నాటి సహకారం మా భాగస్వామ్య స్వఛ్ఛ ఇంధన ప్రాధాన్యతలను సాకారం చేసుకోవడంలో కీలకంగా మారింది. మేము ఈ విన్-విన్ సహకారాన్ని కొనసాగిస్తాము. ప్రపంచవ్యాప్తంగా సురక్షితమైన, వైవిధ్యభరితమైన సరఫరా గొలుసులను నిర్ధారించడంలో అరుదైన ఖనిజాల్లో మా సహకారం చాలా కీలకమైంది. ఇది క్లీన్ ఎనర్జీ, హైటెక్ తయారీ, కొత్త తరం పరిశ్రమల్లో మా భాగస్వామ్యానికి బలమైన మద్దతును అందిస్తుంది."
రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు భారత్ మద్దతు
ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ -రష్యాలు చాలాకాలం నుంచి కలిసి పోరాటం చేస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. తమ పోరాటానికి ప్రపంచ దేశాలన్నీ మద్దతు ఇవ్వటం అతిపెద్ద బలమన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు జరుగుతున్న అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ తెలిపారు."ఉగ్రవాదంపై పోరులో భారత్, రష్యా చాలాకాలంగా భుజం భుజంతో కలిసి నిలబడి సహకరించుకుంటున్నాయి. అది పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి అయినా లేదా క్రోకస్ సిటీ హాల్‌పై జరిగిన దాడి అయినా, ఈ ఘటనలన్నింటికీ మూలం ఒకటే. ఉగ్రవాదం మానవత్వ విలువలపై ప్రత్యక్ష దాడి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాల ఐక్యతే గొప్ప బలం అని భారత్ నమ్ముతోంది. భారత్, రష్యా యూఎన్, జీ20, బ్రిక్స్, ఎస్‌సీవో సహా ఇతర వేదికలలో సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయి. ఈ వేదికలన్నింటిలో మేం మా సంభాషణ, సహకారాన్ని కొనసాగిస్తాం. ఉక్రెయిన్ సమస్యపై భారత్ మొదటి నుంచీ శాంతిని సమర్థించింది. ఉక్రెయిన్ అంశంలో శాంతియుతమైన, శాశ్వత పరిష్కారం కోసం జరుగుతున్న అన్ని ప్రయత్నాలను భారత్ స్వాగతిస్తుంది. భారత్ ఎల్లప్పుడూ తన వంతు సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. భవిష్యత్తులో కూడా అలాగే ఉంటుంది."

# నాలుగేళ్ల తర్వాత భారత్‌కు పుతిన్‌ఘన స్వాగతం పలికిన ప్రధాని మోదీ

కోరుకుంటున్నాను. ద్వైపాక్షిక చెల్లింపుల కోసం భారత్, రష్యా క్రమంగా జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులుతున్నాయి. వాణిజ్య చెల్లింపులలో దీని వాటా ఇప్పటికే 96 శాతం ఉంది."

ఎపుతిన్, రష్యా అధ్యక్షుడు

ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కట్టుబడి ఉన్నాం
ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని, రెండు దేశాల వాణిజ్యం 64 బిలియన్ డాలర్ల నుంచి వంద బిలియన్ డాలర్లకు పెరగాలని ఆకాంక్షించారు. ఇరుదేశాల ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. చమురు, సహజవాయువు, బొగ్గు సరఫరాకు ఒప్పందాలు చేసుకున్నామని, వైద్య, వ్యవసాయ రంగాల్లో కలిసి ముందుకెళ్తామని వివరించారు.

"మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. ముఖ్యంగా ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కట్టుబడి ఉన్నాం. ఇరుదేశాల వాణిజ్యం 64 బిలియన్ డాలర్ల నుంచి వంద బిలియన్ డాలర్లకు పెరగాలి. ఇరుదేశాల ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నాం. ఇరుదేశాల మధ్య రవాణా అనుసంధానం పెంచడం మా లక్ష్యం. అంతర్జాతీయ ఉత్తర, దక్షిణ రవాణా కారిడార్‌ను ఏర్పాటు చేస్తాం. భారత్‌లో అతిపెద్ద న్యూక్లియర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరిస్తాం. చమురు, సహజవాయువు, బొగ్గు సరఫరాకు ఒప్పందాలు చేసుకున్నాం. వైద్య, వ్యవసాయ రంగాల్లో కలిసి ముందుకెళ్తాం. పరిశ్రమల స్థాపన, ఆధునిక యంత్రాల తయారీలో సహకారం అందిస్తాం. రష్యాలో భారతీయ భాషల చిత్రాలను ప్రోత్సహిస్తాం. అణువిద్యుత్ సహా పలు రంగాల్లో కీలక ఒప్పందాలు చేసుకున్నాం. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక రక్షణ, వాణిజ్య ఒప్పందాలు జరిగాయి." అని పుతిన్ అన్నారు.

%ఖీశీతీ-ాశ్రీశ్రీ ఞ్ఫ్వర్ ఖజూఞ్ఖ్వం

ఖీశీశ్రీశ్రీశీష ఖం
ఞూ++జుణ:

ఞాఖు×చీ ×చీణ×ూ ఎ×ూ×ు
ఞాఖు×చీ ×చీణ×ూ ఎ×ూ×ు ణూజు-ాచీణ ు×వీజు

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లోకి బిహార్ సీఎం నీతీశ్- పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణంతో అంతర్జాతీయ గుర్తింపు!

: బిహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' చోటు సంపాదించారు. ఏకంగా 10సార్లు బిహార్ సీఎం కావడంతో ఆయనకు 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం లభించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ బ్రిటన్ రాజధాని లండన్‌లోని 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' సంస్థ ప్రధాన కార్యాలయం నుంచి సీఎం నీతీశ్‌కు ఒక ప్రశంసా పత్రం అందింది. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణ స్వీకారం చేయడం ద్వారా చారిత్రక రికార్డును స ృష్టించారని తెలిపింది. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో 1947 నుంచి 2025 వరకు ఒక రాష్ట్రానికి పదిసార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించిన తొలి నేత నీతీశ్ కుమార్ అని ప్రశంసా పత్రంలో పేర్కొంది. ఈ విజయం బిహార్‌తో పాటు యావత్ భారతదేశానికే గర్వకారణమని కొనియాడింది.
"నీతీశ్ కుమార్ రికార్డు భారత ప్రజాస్వామ్య స్థిరత్వం, ఆయన బలమైన నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి ప్రతీక. ఒక రాష్ట్రానికి పదిసార్లు సీఎం అయ్యే అవకాశం దక్కడం ఏ ప్రజాస్వామిక వ్యవస్థలోనైనా అత్యంత అరుదైన, విశేషమైన విజయం. ఈ విజయం మరెంతో మందికి వ్యక్తిగత ప్రేరణ అందిస్తోంది. పరిపాలనా స్థిరత్వం, అభివ ృద్ధి, సామాజిక సంక్షేమం పట్ల నీతీశ్‌కు ఉన్న నిబద్ధతను బిహార్ ప్రజలు బలంగా నమ్ముతున్నారు. ఆయన పాలనా విధానాలు, దూరద ృష్టిపై ప్రజలు నిస్సంకోచంగా ఆమోద ముద్ర వేస్తున్నారు. నీతీశ్‌ది ఒక ఆదర్శప్రాయమైన విజయం. ఇది జాతీయ, అంతర్జాతీయ స్థాయి రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుంది. అందుకే నీతీశ్ కుమార్ పేరును అధికారికంగా 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చేర్చాం. ఆయనకు అధికారిక ధ ృవీకరణ పత్రం కూడా అందిస్తాం" అని ప్రశంసా పత్రంలో 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' సంస్థ ప్రస్తావించింది.
అంతర్జాతీయ స్థాయికి నీతీశ్ విజయం : సంజయ్ ఝా, జేడీయూ
"నీతీశ్ కుమార్ పేరు 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లోకి ఎక్కడం చాలా సంతోషాన్ని కలిగించే అంశం. నీతీశ్‌కు ఈ గౌరవం దక్కడం యావత్ బిహార్ రాష్ట్రానికి గర్వకారణం. అత్యధికంగా 10సార్లు బిహార్ సీఎం అయినందుకు నీతీశ్‌కు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కింది. నిజంగానే ఇది అరుదైన విజయం. సీఎంగా ఇన్ని ఛాన్స్‌లు ఇప్పటిదాకా ఎవరికీ రాలేదు. సీఎం నీతీశ్‌ను అభినందిస్తూ 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' నుంచి ప్రశంసా పత్రం వచ్చింది. నీతీశ్ సాధించిన రాజకీయ విజయం ఇప్పుడు అంతర్జాతీయ స్థాయి చర్చనీయాంశంగా మారింది. బిహార్ వికాసం కోసం నీతీశ్ చేస్తున్న నిరంతర క ృషి మరోసారి ప్రపంచానికి తెలిసింది" అని పేర్కొంటూ జేడీయూ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.
సీఎం నీతీశ్ 10 టర్మ్‌లు
1. 2000 సంవత్సరంలో తొలిసారిగా నీతీశ్ కుమార్ బిహార్ సీఎం అయ్యారు. అప్పట్లో సమతా పార్టీ, బీజేపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. అయితే ఈ ప్రభుత్వం 2000 మార్చి 3 నుంచి 2000 మార్చి 10 వరకే కొనసాగింది.
2. 2005 నుంచి 2010 వరకు బిహార్ సీఎంగా నీతీశ్ వ్యవహరించారు. ఈ టర్మ్‌లో బీజేపీ, జేడీయూ కలిసి సర్కారును ఏర్పాటు చేశాయి.
3. 2010 నుంచి 2014 వరకు సీఎంగా నీతీశ్ వ్యవహరించారు. బీజేపీ, జేడీయూ కలిసి సర్కారును ఏర్పాటు చేశాయి. అయితే 2014 లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత నీతీశ్ రాజీనామా చేశారు.
4. 2015 ఫిబ్రవరి 22 నుంచి 2015 నవంబరు 19 వరకు సీఎంగా నీతీశ్ వ్యవహరించారు. ఈసారి ఆయన కాంగ్రెస్ సారథ్యంలోని మహాఘట్బంధన్ కూటమిలో చేరారు. మహా కూటమి ఎమ్మెల్యేలు, పలువురు స్వతంత్ర ఎమ్మెల్యేల మద్దతుతో విశ్వాస పరీక్షలో నెగ్గారు.
5. 2015 నవంబరు 20 నుంచి 2017 జులై 27 వరకు సీఎంగా నీతీశ్ వ్యవహరించారు. ఈ టర్మ్‌లో మహా కూటమిలో నీతీశ్ ఉన్నారు.
6. 2017 జులై 27 నుంచి 2020 నవంబరు వరకు సీఎంగా నీతీశ్ వ్యవహరించారు. ఈ టర్మ్‌లో ఆయన ఎన్‌డీఏ కూటమిలోకి జంప్ అయ్యారు.
7. 2020 నవంబరు నుంచి 2022 ఆగస్టు 9 వరకు సీఎంగా నీతీశ్ వ్యవహరించారు. ఈసారి కూడా ఎన్‌డీఏ కూటమిలోనే నీతీశ్ కొనసాగారు.
8. 2022 ఆగస్టు 10 నుంచి 2024 జనవరి 28 వరకు సీఎంగా నీతీశ్ వ్యవహరించారు. ఈ టర్మ్‌లో ఆయన మహా కూటమిలోకి జంప్ అయ్యారు.
9. 2024 జనవరి 28 నుంచి 2025 నవంబరు వరకు సీఎంగా నీతీశ్ వ్యవహరించారు. ఈసారి ఆయన ఎన్‌డీఏ కూటమితో చేతులు కలిపి సర్కారును ఏర్పాటు చేశారు.
10. 2025 నవంబరులోనే 10వసారి బిహార్ సీఎంగా నీతీశ్ బాధ్యతలు చేపట్టారు.

## హిడ్మా హత్యకు ఆ నలుగురే కారణం: మావోయిస్టుల సంచలన లేఖ

ఎలాంటి ఒప్పందం చేసుకోలేదు. హిడ్మా సమాచారాన్ని దేవ్ జీ పోలీసులకు చెప్పారనేది పూర్తిగా అవాస్తవం" అని లేఖలో స్పష్టం చేశారు. హిడ్మా హత్యకు నలుగురు వ్యక్తులు కారణమని, వారిలో అడవి నుంచి బయటకు వచ్చిన కోసాల్ అనే వ్యక్తి ప్రధాన సూత్రధారి అని పేర్కొన్నారు. అతనితో పాటు విజయవాడకు చెందిన ఓ కలప వ్యాపారి, ఫర్నిచర్ వ్యాపారి, మరో కాంట్రాక్టర్ ఉన్నారని ఆరోపించారు.
చికిత్స నిమిత్తం అక్టోబర్ 27న హిడ్మా సదరు కలప వ్యాపారి ద్వారా విజయవాడకు వెళ్లాడని, ఈ సమాచారం పోలీసులకు చేరడంతోనే హిడ్మాతో సహా 13 మందిని పట్టుకుని హత్య చేశారని మావోయిస్టు పార్టీ తెలిపింది. ఈ హత్యలను కప్పిపుచ్చుకునేందుకే మారేడుమిల్లి, రంపచోడవరం ప్రాంతాల్లో ఎన్‌కౌంటర్ జరిగినట్టు కట్టుకథ అల్లారని ఆరోపించింది. ఇది కేవలం ఏపీ పోలీసుల ఆపరేషన్ కాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చేసిన జాయింట్ ఆపరేషన్ అని లేఖలో పేర్కొంది. వారి ఆశయాలను ముందుకు తీసుకెళతామని శపథం చేస్తున్నట్లు మావోయిస్టు పార్టీ స్పష్టం చేసింది.

## నా కొడుకైనా తప్పు చేస్తే శిక్ష తప్పదు: మంత్రి పొంగులేటి

బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాక్ష్యాధారాలతో కూడిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దాడి, దౌర్జన్యం కింద కేసు నమోదు చేశారు.ఈ విషయంపై అధికారులతో జరిగిన ఓ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, "తప్పు చేసినప్పుడు నేను అయినా, నా కొడుకు అయినా శిక్ష అనుభవించాల్సిందే. ప్రతిపక్షాలు కేసులు పెట్టించాయని చెప్పడం సరికాదు. మేము ప్రభుత్వంలో ఉన్నామని నా కుమారుడిపై కేసు నమోదు చేయవద్దని చెప్పే ఉద్దేశం మాకు లేదు" అని అన్నారు. కేసు నమోదైన తర్వాత విచారణలో నిజ నిర్ధారణ జరుగుతుందని, తప్పు తేలితే చట్ట ప్రకారం శిక్ష పడుతుందని ఆయన వివరించారు. ఒకవేళ ఆరోపణల్లో నిజం లేకపోతే, వార్తలు రాసిన వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని మంత్రి వ్యాఖ్యానించారు.

## ఈశ్వర్ మరణానికి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కారణం: కేటీఆర్ ఆరోపణ

శ్రీసాయి ఈశ్వర్ మ ృతికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన దారుణ మోసానికి ఈశ్వర్ నిండు ప్రాణం బలైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి మోసం చేసిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని తట్టుకోలేక శ్రీసాయి ఈశ్వర్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన ఆరోపించారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికి కుదించడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు.ఇది ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యే అని ఆయన విమర్శించారు. కులగణన మొదలు న్యాయస్థానాల్లో నిలబడని జీవోల వరకు కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. శ్రీసాయి ఈశ్వర్ కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## దేవాలయాల సంపద దేవుడిదే.. బ్యాంకులకు వాడొద్దు: సుప్రీంకోర్టు సంచలన తీర్పు

జారీ చేసింది.దేవాలయానికి చెందిన డిపాజిట్లను తిరిగి చెల్లించాలని కేరళ హైకోర్టు ఆదేశించడాన్ని సవాలు చేస్తూ అక్కడి సహకార బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేత ృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా కేరళ హైకోర్టు తీర్పులో ఎలాంటి పొరపాటు లేదని ధర్మాసనం అభిప్రాయపడింది.ఈజస్టిస్ సూర్యకాంత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "సహకార బ్యాంకులను కాపాడటానికి గుడి డబ్బును ఉపయోగిస్తారా? దేవుడి డబ్బు కేవలం ఆలయ ప్రయోజనాల కోసమే వాడాలి. అది బ్యాంకులకు ఆదాయ మార్గం కాకూడదు" అని ఆయన అన్నారు. కస్టమర్ల నుంచి డిపాజిట్లు రాబట్టుకోలేకపోవడం అనేది సహకార బ్యాంకుల సమస్య... అందుకు దేవుడి సొమ్మును వాడటం సరికాదని హితవు పలికారు.ప్రజల నుంచి నమ్మకాన్ని పొందడంలో బ్యాంకులు విఫలమైతే అది వాటి సమస్యేనని పేర్కొంటూ, సహకార బ్యాంకుల పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దేవాలయాల డిపాజిట్లను తిరిగి ఇవ్వాల్సిందేనని స్పష్టం చేస్తూ కేరళ హైకోర్టు తీర్పును సమర్థించింది.

## ఇండిగో ఫ్లైట్ సర్వీస్ ఎఫెక్ట్- ఆన్‌లైన్‌లో టెకీ దంపతుల రిసెప్షన్



ఇండిగో విమాన సర్వీసులు భారీగా రద్దు అయిన నేపథ్యంలో, చాలా మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందుల్లో పడ్డారు. ఈ విమాన సర్వీసుల సంక్షోభం కొనసాగుతున్న వేళ, బెంగళూరుకు చెందిన ఓ టెక్ దంపతుల ఆన్‌లైన్ రిసెప్షన్ నెట్టింట వైరల్ అవుతోంది. దీనిపై నెటిజెన్లు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. ఇంతకీ ఏం జరిగిందంటే?కరాటకలోని హుబ్బళ్లికి చెందిన మేధా క్షీర్‌సాగర్, ఒడిశాకు చెందిన సంగమ దాస్‌లకు నవంబర్ 23న భువనేశ్వర్‌లో వివాహం జరిగింది. వాస్తవానికి వారిద్దరూ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. డిసెంబర్ 3న వారికి హుబ్బళ్లిలో గ్రాండ్ రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ వేడుక కోసం నూతన దంపతులు ఇద్దరూ ఇండిగో ఫ్లైట్ టికెట్స్ కూడా బుక్ చేసుకున్నారు. అయితే విమాన సర్వీసుల్లో అంతరాయం ఏర్పడడం వల్ల వారి టికెట్లు క్యాన్సిల్ అయ్యాయి. పోనీ రిసెప్షన్ ఆపుదామా అంటే, అందుకు సంబంధించిన ఏర్పాట్లు అన్నీ పూర్తయిపోయాయి. అతిథులు కూడా ఈ రిసెప్షన్‌కు వచ్చేశారు. దీనితో అప్పటికప్పుడు వాళ్లిద్దరూ కలిసి వర్చువల్‌గా రిసెప్షన్‌లో పాల్గొన్నారు. రిసెప్షన్ హాల్‌లో పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసి, అందులో నవదంపతులు కనిపించేలా ఏర్పాటు చేశారు. పెద్దలు, అతిథులు ఆన్‌లైన్‌లోనే ఈ కొత్త జంటను ఆశీర్వదించారు. ఇప్పుడు ఈ ద ృశ్యాలు ఆన్‌లైన్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.
మరోవైపు దేశీయ అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగోలో సంక్షోభం ఐదో రోజుకు చేరింది. దేశవ్యాప్తంగా ఇవాళ 750కుపైగా విమాన సర్వీసులు రద్దవటంతో ప్రయాణికులు విమానాశ్రయాల్లో పడిగాపులు కాస్తున్నారు. ఈ నేపథ్యంలో విమానాశ్రయాల టెర్మినల్స్‌లో ప్రయాణికుల రద్దీ నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇండిగో విమానాలు రద్దు అయినందున ప్రయాణికులెవరూ విమానాశ్రయాలకు రావద్దని సూచిస్తున్నారు. ఈ రోజు అర్థరాత్రి వరకు ఇండిగోకు చెందిన అన్ని దేశీయ విమాన సర్వీసులను రద్దు చేసినట్లు దిల్లీ విమానాశ్రయం ప్రకటించింది. మిగతా ఎయిర్స్ లైన్స్ సర్వీసులు షెడ్యూల్ ప్రకారం రాకపోకలు సాగిస్తాయని తెలిపింది. కేవలం దిల్లీలోనే 220కిపైగా ఇండిగో విమానాలు రద్దయ్యాయి. చెన్నై నుంచి బయలుదేరే అన్ని ఇండిగో విమానాలను శుక్రవారం వరకు రద్దు చేశారు. బెంగళూరులో 100కిపైగా హైదరాబాద్‌లో 90కిపైగా ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇతర ప్రధాన ఎయిర్‌పోర్టుల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మరోవైపు 5 రోజులైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన సొసైటి చైర్మన్ - మండె వీరహనుమంతరావు



సుజాతనగర్ తొలి సమయం డిసెంబర్ 5పి ఏ సి ఎస్ కొత్తగూడెం అధ్యర్యంలో నిర్వహించబడుతున్న సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు ప్రారంబించారు ఈ సందర్బంగా మండె వీర హనుమంతరావు మాట్లాడుతూ వరి ధాన్యం నకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు సన్నరకం నకు రూ 2389/- లు మరియు దోడ్డురకం ధాన్యం నకు రూ 2369/- ఉందని రైతులకు ప్రభుత్వం క్వింటాకు రూ 500/- బోనస్ గా సన్నరకాలకు ఇస్తుందని కావున రైతులందరు ఈ అవకాశాని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరతో పాటు బోనస్ కూడ పొందాలని అన్నారు రైతులు సిబ్బందికి సహకారించాలని కొరినారు ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ రావు, %ూూ% నర్మధ %ూజుూ% ప్రనుషా సొసైటి డైరెక్టర్ కర్నాటకపు రాంచందర్ సెక్రటరి నడికట్టు వెంకట రమణ రెడ్డి సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావు గా జరగాలి



తొలి సమయం. ఇల్లందుడిసెంబర్, 05.ఇల్లందు మండలం.సుదిమల్ల గ్రామపంచాయతీ రైతు వేదిక, గ్రామపంచాయతీ నామినేషన్ వేయు ప్రాంతం వద్ద ఇల్లందు డి.ఎస్.పి. ఎన్ .చంద్రబాను మాట్లాడుతూ చివర విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని, మీకు నచ్చిన, అనుకూలమైన ,సమర్థత గల అభ్యర్థులను గెలిపించుకోండి. ఎలక్షన్ కోడ్ అమలులో ఉంటుంది కాబట్టి ఈ ఎలక్షన్ కోడ్ లో ఏవైనా అసంఘకిక చర్య, కార్యక్రమాలు చేయకూడదని ,గొడవలు ,అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని, ఈ అసంఘా కిక చర్యల వలన రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని. దీనివలన జీవితాంతం బాధపడ వలసి వస్తుందని తెలియజేశారు. బెల్ట్ షాపుల వారికి హెచ్చరికలు జారీ చేశామని. పోలీసు నిఘ ఉంటుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమని స్థానిక ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని. కాబట్టి ప్రతి ఒక్కరు వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయభ్రాంతులకు లోను కాకుండా, స్వేఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని. అలాంటి వాతావరణం కల్పించుకోవాలి అని రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను అనుగుణంగా మసులుకోవాలని సూచించారు. ఎక్కడైనా ఏదైనా తప్పు జరిగిన చోట మీరే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పి. తో పాటు సి.ఐ తాటిపాముల సురేష్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### సుదిమల్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ గా నామినేషన్



తొలి సమయం. ఇల్లందుడిసెంబర్, 05.స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఇల్లందు మండలంలో గల సుదిమల్ల గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కల్తీ పద్మ, ఎమ్మెల్యే కోరం కనకయ్య తో కలిసి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఓటు హక్కు ప్రజాస్వామ్యనికి పునాది



తొలి సమయం నర్సింహులపేట డిసెంబర్ 5 : నర్సింహులపేట మండల కేంద్రంలో ఈరోజు అక్షర హై స్కూల్ వారు జరగబోయే స్థానిక ఎలక్షన్ గురించి ప్రజల్లో ఓటు హక్కు గురించి చైతన్య పరిచారు, మంచి నాయకుడు ఉన్నత భవిష్యత్తుకు పునాది వేస్తాడు, మంచి నాయకున్నీ ఎంచుకునే ఒకే ఒక ఆయుధం ఓటు. కాబట్టీ స్థానిక సంస్థలఎన్నికల్లో నాయకులు ఇచ్చే డబ్బులకు ఆశ పడి ఓటును అమ్ముకోకుండా నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకున్నీ ఎన్నుకొని భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేస్తారని కోరుకుంటూ ,భవిష్యత్ తరలను అంధకారంలోకి నెట్టే హక్కు మీకు లేదు కాబట్టి ఆలోచించి ఓటు వేయండి, అన్నారు, ఈ యొక్క పోగ్రాంలో స్థానిక గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్ మాట్లాడుతూ మనకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఆలోచించి ఓటు వేసి ,ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలి ,భవిష్యత్ లో డబ్బు ఇచ్చి ఓటు హక్కును కొనవద్దు, అమ్ముకోవద్దు అన్నారు,ఈ కార్యక్రమంలో అక్షర హై స్కూల్ విద్యార్థులు, టీచర్లు పాల్గొన్నారు.

# కెసిఆర్ ను ముఖ్యమంత్రి ని చెయ్యాలి - మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు

తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెం /పాల్వంచ డిసెంబర్ 5:
పాల్వంచ మండలంలోని బి ఆర్ ఎస్ కు చెందిన రెండవ విడత ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్ లు వార్డ్ మెంబర్ లు మాజీ మంత్రివర్యులు కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ వనమా వెంకటేశ్వర్ రావు ను తన స్వగృహం వద్ద కలిశారు. ఈ సందరరేగా వనమా మాట్లాడుతూ రాత్రింబవళ్లు కష్టపడుతూ పని చేసే మీరు గెలిచి టిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టను నిలబెడతారని దీవించారు గెలుపు కోసం దిశా నిర్దేశం చేశారు మీ కోసం అన్ని గ్రామాలు తిరిగి గెలిపించడం కోసం సర్వశక్తులు ఒడ్డుతానన్నారు. అందరం కలిసి కేసీఆర్ను ముఖ్యమంత్రి చేయడమే మన దేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల పట్టణ ముఖ్య నాయకులు పోటీ చేసే అభ్యర్థులు కార్యకర్తలు పాల్గొన్నారు



# రిటైర్డ్ ఉద్యోగుల ఉసురు తీస్తున్న ప్రభుత్వం

### రిటైర్డ్ ఎంప్లాయిస్ వెలేర్ అసోసియేషన్ (రెవా )

### జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ

తొలి సమయం, మహబూబాబాద్ డిసెంబర్ 5: తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్రావు ను కలిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెలేరే అసోసియేషన్ (రేవా) ఆధ్వర్యంలో వినతి పత్రమును ఇచ్చారు ...... జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ గత 20 నెలలుగా రిటైర్ అయిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన రిటైర్మెంట్ బకాయిలు ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదు అని నిప్పులు చెరిగారు ఉద్యోగులకు రిటైర్మెంట్ బకాయిలు రాక కుటుంబ అవసరాలు తీరక, ఆర్దికపరమైన ఒత్తిడితో ఇప్పటివరకు 28 మంది ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు అన్నారు మరియు అనారోగ్యంతో చనిపోయారు మాకు రావలసిన మేము దాచుకున్న టి ఎస్ జి ఎల్ ఐ, జెడ్పి జిపిఎఫ్, సరెండర్ లీవ్, లీవ్ ఎన్కాష్మెంట్, కమిటేషన్, ఇవన్నీ కూడా ఉద్యోగి తన జీతం నుండి దాచుకున్న డబ్బులు, ప్రభుత్వానికి మేము దాచుకున్న డబ్బులు ఇవ్వటానికి నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తూ మానసికమైన ఒత్తిడిలకు గురి చేస్తున్నది ప్రభుత్వం నెలకు ఒక్కంటికి 15 వేల కోట్ల నుండి 20 వేల కోట్ల వరకు అప్పులు తీసుకువచ్చి అభివృద్ధి పేరుతో ఖర్చు చేస్తున్నది.అన్నారు ఉద్యోగులు 35, 40 సంవత్సరాల వరకు ప్రభుత్వానికి సేవ చేస్తే మాకు ఇచ్చే బహుమతి ఆత్మహత్యలు ఏ ప్రభుత్వమైనా ఉద్యోగుల క్షేమాన్ని మర్చిపోతే ప్రభుత్వానికి భవిష్యత్తులో ఏం జరుగుతుందో వేచి చూడాల్సింది ఉంది.

ఈ సందరాన్నీ ఉద్దేశించి ఎమ్మెల్సీ రవీందర్ రావు గారు మాట్లాడుతూ మీ సమస్య పై నాకు పూర్తి అవగాహన ఉందని త్వరలో జరగబోయే శాసనమండలి సమావేశంలో చర్చించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్తాను అని తెలిపారు.. అదే విధంగా త్వరలో బకాయిపించుటకు కృషి చేస్తానన్నారు.



ఇప్పటికైనా రిటైర్ అయిన ఉద్యోగులకు రావలసిన బకాయిలను సత్వరమే చెల్లించకుంటే పెద్ద ఎత్తున ప్రభుత్వాన్ని నిలదీస్తామని డిమాండ్ చేస్తున్నాం , అదేవిధంగా దశలవారీగా ఉద్యమాన్ని తీసుకెళ్తామని అన్నారు..ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుగులోత్ కిషన్ నాయక్, గౌరవ అధ్యక్షులు గోవర్ధన్, టి. మురళీధరస్వామి, యోగేశ్వరరావు , సుంకరి వెంకటేశ్వర్లు, నిరంజన్ రెడ్డి, ఇమామ్, కోలా దర్గయ్య, రమేష్ బాబు, %వీ%. రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి వైద్యసేవలకు గుర్తింపు

### హీలర్ సుగుణారావు కి ఘన సన్మానం

తొలి సమయం, కొత్తగూడెం, డిసెంబర్ 05 :
అంతర్జాతీయ వాలంటీర్స్ డేని పురస్కరించుకుని, కొత్తగూడెంలోని స్థానిక ఎవిఎన్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం జరిగిన వేడుకల్లో ప్రకృతి వైద్యులు, ప్రముఖ హీలర్ జి. సుగుణారావుని ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఏటిఇసి, ఎవిఎఒ, ఐక్య తల్లిదండ్రుల సంఘంల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. సన్మానించిన వారిలో సంస్థల నిర్వాహకులు మారుతి రత్నాకర్, లోగాని శ్రీనివాస్, మేకల జ్యోతిరాని, వెంకటేశ్వర్లు, భిక్షపతి, బాలు, కమలారాణి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా సుగుణారావు చేస్తున్న వైద్యసేవలను నిర్వాహకులు కొనియాడారు.



# అయ్యవారిపల్లి గ్రామం లో సర్పంచ్, గా, నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి ముత్త లక్ష్మణ్ నాయుడు



తొలి సమయం పెబ్బేరు డిసెంబర్ 5
పెబ్బేర్ మండలం అయ్యావారిపల్లి గ్రామం లో సర్పంచ్ ,గా , నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి ముత్త లక్ష్మణ్ నాయుడు అనంతరం మాట్లాడుతూ వనపర్తి గౌరవ ఎమ్మెల్యే శ్రీ తుడిమేగా రెడ్డి గారి ఆశీస్సులతో , ఒక్క అవకాశం ఇవ్వండి.. ఆ బాధ్యతని నిలబెట్టుకొని అభివృద్ధి చేసి చూపించడం నా పని గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దలు, మహిళలు, యువకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం





తొలి సమయం పెబ్బేరు డిసెంబర్ 5శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో కార్తీక మాసం మొదటి రోజు నుంచి దీక్షలు తీసుకున్న స్వాములు నేటికీ మండల కాలం పూర్తిచేసుకుని 140 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడితో శబరిమలై బయలుదేరారు. ఉదయం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మణికంఠ ల నుంచి ఇరుముడి కార్యక్రమం ప్రారంభమైన తర్వాత కన్నెస్వాములు, కత్తి స్వాములు, గంటస్వాములతో పాటు గురుస్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దాదాపుగా 4000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటలాగే ఈ సంవత్సరం కూడా మాలధారణ స్వాములు పెరగడంతో ఇరుముడి కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున రావడంతో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## కార్యకర్తలు పార్టీ అభ్యర్థుల గెలుపుకై అంకిత భావంతో పనిచేయాలి

### తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు



పాల్వంచ టౌన్, డిసెంబర్ 05 (తొలి సమయం దినపత్రిక ): ఈనెల 14న జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పార్టీ అభ్యర్థుల గెలుపుకై అంకిత భావంతో పనిచేయాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ పట్టణ పరిధిలోని అయ్యప్పనగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా కొత్వాల మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ కె సాధ్యం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతాంగం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ , రేషన్ కార్డుల పంపిణీ , ఇందిరమ్మ గృహాలు వంటి కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి , మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య , మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ , నూకల రంగారావు, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు , ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి , కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, బద్ది కిషోర్ , సాధం రామకృషారావు, కాపర్తి వెంకటాచారి, పైడిపల్లి మహేష్ , ఉండేటి శాంతి వర్ధన్, యసనీ వెంకటేశ్వర్లు , తుమ్మల శివారెడ్డి , కొమరరాజు విజయ్ , పిట్టల రాము, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వర్లు, ఆవుల "మధు , వాసమల్ల సుందర్రావు, సాంబయ్య, కటుకూరి శేఖర్ బాబు, కొత్తపల్లి రవి , అలెక్స్ , నాయక్, అశోక్, బండి నాగరాజు, జూ" గద్దర్ భాషా, చింతలచెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మూడో విడత నామినేషన్ల ప్రక్రియ



తొలి సమయం పెబ్బేరు డిసెంబర్ 5పంచాయతీ ఎన్నికలకు మూడో విడత నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభం కాగా శుక్రవారం గడువు ముగిసింది. మూడో విడతలో పెబ్బేరు మండలంలోని ఆయా గ్రామాల్లో సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 17న మూడో విడత పోలింగ్ జరగనుంది. అటు మూడో విడత ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రచారంలో జోరు పెంచారు. ఓటర్లపై హామీల వర్షం కురిపిస్తున్నారు. ఈ నెల 17న తొలి విడత పోలింగ్ జరగనుంది. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో రైతు వేదికలో జరిగిన నామినేషన్ల ప్రక్రియ ఎస్ఐ యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు అధికారుల సమక్షంలో ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు తెలిపారు

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య బయో పిక్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన చిత్ర నిర్మాత సురేష్ రెడ్డి..

తొలి సమయంభద్రాద్రి కొత్తగూడెం /పాల్వంచ టౌన్ 05: ఇల్లందు శాసనసభ్యునిగా ఐదుసార్లు గెలిచినలిలిమాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య జీవిత కథ ఆధారంగా బయోపిక్ మూవీని నిర్మించుచున్నారు పాల్వంచ ప్రెస్ క్లబ్ లో గుమ్మడి నరసయ్య జీవిత కథ పోస్టర్ ను చిత్ర నిర్మాత నల్లపు సురేష్ రెడ్డిలివిడుదల చేసారు

రేపు పాల్వంచ జగన్నాధపురంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహించి చిత్ర నిర్మాణాన్ని ప్రారంభించడానికి యూనిట్ సభ్యులు సన్నాహాలు చేశారు. ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య జీవిత కథ ఆధారంగా బయోపిక్ ను నిర్మించనున్నారు. పాల్వంచ పట్టణానికి చెందిన నల్లపు సురేష్ రెడ్డి ప్రవల్లిక ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మెయిన్ రోల్ లో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ నటిస్తున్నారు.

ఈ చిత్రానికి దర్శకుడిగా పరమేశ్వర్ హివ్రాలే నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం పాల్వంచలో పెద్దమ్మ తల్లి గుడి వద్ద పూజలు నిర్వహించి షూటింగ్ ప్రారంభిస్తామని చిత్ర నిర్మాత తెలియజేశారు. గుమ్మడి నరసయ్య ఐదుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసినా అతి సాధారణ జీవితం గడుపుతున్నారని వివరించారు. నేటికీ గ్రామాల్లో




సైకిల్ పైనే తిరుగుతారని తెలిపారు. దూరప్రాంతాలకు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణిస్తారని వివరించారు. ఆయన జీవితం నేటి యువతతో పాటు రాజకీయ నాయకులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ అంశాన్ని ఇతివృత్తంగా తీసుకొని ఆయన జీవితం ఆధారంగా చిత్ర నిర్మిస్తున్నామని తెలిపారు. సినిమా పూజా ముహూర్త కార్యక్రమంలో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్, దర్శకుడు పరమేశ్వర్ హివ్రాలే, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య చిత్ర యూనిట్ పాల్గొంటారని నిర్మాత సురేష్ రెడ్డి పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన సరిచూసుకోవాలి,

**ప్రత్యేక అధికారులు ఎన్నికల విధులను గమనిస్తూ ఉండాలి**

**-ప్రణాళిక ప్రకారం ఎన్నికల నిబంధనాలను అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి సమయం, మహబూబాబాద్ డిసెంబర్ 5:** గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ జిల్లాలో పక్క పకడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కానారేన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులతో కలిసి ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇప్పటికే ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం అన్ని చర్యలు తీసుకొని ముందుకు సాగడం జరుగుతుందని ప్రతి ఒక్కరి విధులను వారికి తెలిసే విధంగా పలు శిక్షణ తరగతులు మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించడం జరిగిందని, ప్రతిదీ పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని విభాగాల అధికారులు



సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. జిల్లా సీనియర్ అధికారులు మండలాలకు ప్రత్యేక అధికారులుగా ఉన్న వారి వారి మండలాలలో ఎన్నికల విధులు నిర్వహించే రూట్ మ్యాప్ ప్రకారం అన్ని సరిచూసుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు టాయిలెట్స్, త్రాగునీరు, విద్యుత్, కాంపౌండ్ వాల్, ర్యాంప్, తదితర సౌకర్యాలను ముందే సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించాలని సూచించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రవాణా పోస్టల్ బ్యాలెట్, తదితర ఎన్నికలకు సంబంధించిన ప్రతి పనిని ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం పక్కాగా నిర్వహించాలని తెలిపారు. పోలీస్,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్లు, సంబంధిత శాఖల వారందరూ ప్రోటోకాల్ ప్రకారం సమన్వయంతో కలిసి ఎన్నికల విజయవంతనికి కృషి చేయాలన్నారు. వెబ్ కాస్టింగ్, స్ట్రాంగ్ రూమ్స్, మైక్రో అబ్జర్వర్ ట్రైనింగ్స్, తదితర సిబ్బందికి మిగిలిన శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, అన్ని విభాగాల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పూత దశలో మామిడి తోటలలో తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు

**ఉద్యాన పంటల సాగు లాభదాయకం**


**పంట మార్పిడి తో అధిక ఆదాయ**

**పండ్ల తోటలలో అంతర పంటలుగా కూరగాయల సాగు**

**తొలి సమయం మహబూబాబాద్, డిసెంబర్.05**

శమహబూబాబాద్, డోర్నకల్, కురవి, సీరోలు, నెల్లికుదురు, తొర్రూరు మండలాలలోని పలు గ్రామాలలో సాగు చేస్తున్న మామిడి తోటలను పరిశీలించిన జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న సీజన్ ప్రారంభం అవుతుంది కనుక మామిడి రైతులు మేలైన యాజమాన్య పద్ధతులతో పాటు సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మొగ్గలను ఉత్తేజపరచి తొందరగా పూత తెప్పించడానికి డిసెంబర్ 15-20ల మధ్య నీటి వసతి ఉన్న తోటల్లో పాదుల్లో తేలిక పాటి తడి ఇవ్వటం లేదా లీటరు నీటికి పొటాషియం నైట్రేట్ 10 గ్రా, ం యూరియా 5 గ్రా. చొప్పున కలిపి చెట్టుపై పిచికారి చేయడం వల్ల పూమొగ్గలు దాదాపు ఒకేసారి చిగురించి పూత త్వరగా వచ్చేలా చేయవచ్చు. పూలు వికసించకుండా చేసే తేనె మంచు పురుగులను లీటరు నీటికి 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ కలిపి పిచికారి చేయడం ద్వారా నివారించుకోవచ్చు మరియు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటిలో కలిపి పూల గుత్తుల పై పిచికారి చేయాలి. తెల్లని పొడి లాంటి (బూడిద తెగులు) బూజు నివారణకు పూమొగ్గలు కనిపించిన దశలో లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే



గంధకం లేదా లీటరు నీటికి హెక్సాకొనజోల్ 2 మి.లీ. లేదా ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా డైనోకాప్ 1 మి.లీ. చొప్పున కలిపి పూత కాడలు తడిచేలా పిచికారి చేయాలి. పూత మాడు తెగులు నివారణకు మొగ్గ బయటకు వచ్చే దశలో 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్, పచ్చిపూత మీద 1 గ్రా. కార్బండాజిమ్ లేదా 1 గ్రా. థయోఫినైట్ మిథైల్ ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని అన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారన్నారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.

దిన పత్రిక తొలి సమయం
శనివారం 06 డిసెంబర్ 2025

## పంచాయతీ బరిలో కొల్లూరు సుభద్ర

### అనిశెట్టిపల్లి 1వ వార్డు

### సభ్యురాలిగా నామినేషన్



తొలిసమయం, లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 05 : మండల పరిధిలోని అనిశెట్టిపల్లి గ్రామపంచాయతీ 1వ వార్డు అభ్యర్థిగా సిపిఐ పార్టీ బలపరిచిన కొల్లూరి సుభద్ర రాంబాబు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతు ఏ సమస్యనైనా నిక్కచ్చిగా నిజాయితీగా నిలదీసే సుభద్ర పంచాయతీ వార్డు సభ్యురాలుగా గెలిస్తే గ్రామ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని, అత్యధిక మెజార్టీతో కొల్లూరి సుభద్రను గెలిపించుకుంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం నాయకులు మెళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు ఇలా సాగారపు వెంకట నరసయ్య, సంగెం రాము, వెలిశాల రమణయ్య, కామ్రేడ్ మల్లన్న, ఆనంగి మురళి,వెలిశాల రణదీప్, డాక్టర్ కొల్లూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

## అరచేతిలో విద్యుత్ శాఖ సేవలు - టీజీఎస్పీడీసీఎల్ యాప్ ప్రయోజనాలివే



మన చేతిలోని స్మార్ట్‌ఫోన్ ప్రపంచంలోని ఏ పనినైనా చేయడానికి సులభమైన మార్గాన్ని చూపిస్తుంది. విద్యుత్ వినియోగదారులకు అన్ని రకాల సేవలు అరచేతిలో అందుబాటులోకి తెచ్చేందుకు టీజీ ఎస్పీడీసీఎల్ యాప్'ను తెలంగాణ విద్యుత్ శాఖ అందుబాటులో ఉంచింది. దీన్ని చాలా సులభంగా గూగుల్ ప్లేస్టోర్లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పవర్ బిల్లుల చెల్లింపుల నుంచి ప్రమాదాలపై సమాచారం ఇచ్చేదాకా పలు రకాల సదుపాయాలను 3 విభాగాలుగా అందుబాటులో ఉంచింది. ఏవిధంగా ఈ సేవలను వినియోగించుకోవాలి? ఎలాంటి సేవలను అందిస్తున్నారు తదితర విషయాలను తెలుసుకుందాం.

విద్యుత్తు సేవల్లో లోపాలా? :

పవర్ ఓల్టేజ్: ఇంటికి విద్యుత్ సరఫరాలో అంతరాయం, మీ పూర్తి ప్రాంతానికి విద్యుత్తు రాకపోయినా ఈ యాప్ ద్వారా తెలపవచ్చు.

ఓల్టేజ్ సమస్యలు : ఇంటికి వచ్చే విద్యుత్తు డైరెక్ట్‌గా వస్తున్నా, లేదా ఏదైనా సమస్య ఎదురైనా, విద్యుత్తు లైన్ తెగిపోవడం, లూజు ఉన్నా, స్తంభం షాక్ కొడుతున్నా, పోల్ శిథిలావస్థకు చేరుకున్నా విద్యుత్ అధికారులకు తెలపవచ్చు.

మీటర్‌లో సమస్యలు : కరెంటు మీటర్ కాలిపోయినా, ఏదైనా సమస్యలున్నా, బిల్లులో ఇబ్బందులున్నా యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

కొత్త సర్వీస్ కనెక్షన్ : కొత్తగా విద్యుత్ కనెక్షన్ కావాల్సినవారు తమ వివరాలను యాప్‌లో పొందుపరిచినట్లయితే సిబ్బంది పరిశీలించి మంజూరు చేస్తారు. గ్రీన్ టారిఫ్, రూఫ్ టాప్ సోలార్ లాంటి వాటికీ కనెక్షన్లను ఈ యాప్ ద్వారా తీసుకోవచ్చు.

ఇతర సేవలు :

రిపోర్ట్ పవర్ థెఫ్ట్ : కరెంటు అక్రమ చౌర్యాన్ని వీడియో తీసి ఫిర్యాదు చేస్తే అధికారులు చర్యలు చేపడతారు.

టోల్‌ఫ్రీ : విద్యుత్‌శాఖ ఉన్నతస్థాయి అధికారులకు సమాచారం ఇవ్వాలంటే 1912 నంబరుకు సంప్రదించాలి. అధికారుల ఫోన్ నంబర్లు అందుబాటులో ఉంటాయి.

ఎన్ని యూనిట్లు : ఏ ఉపకరణాన్ని ఎంతసేపు వినియోగిస్తే ఎన్ని యూనిట్లు ఖర్చవుతుంది? అనే కచ్చితమైన సమాచారం ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు

కరెంటు బిల్లు చెల్లింపు : 'పే బిల్' ఆప్షన్ ద్వారా యూనిక్ సర్వీస్ నంబరు నమోదు చేసి పవర్ బిల్లు చెల్లించొచ్చు. 'హిస్టరీ'లో చెల్లింపు వివరాలుంటాయి.

సేఫ్టీ టిప్స్ : ఈ విభాగంలో విద్యుత్ వినియోగపరంగా 8 రకాల జాగ్రత్తలను తెలిపారు.

: గృహ, వాణిజ్య, పరిశ్రమల కేటగిరీల్లో, వినియోగం ఆధారంగా యూనిట్ స్లాబ్ రేట్లు ఉంటాయి.

లింక్ ఆధార్, మొబైల్ : ఆఫీసులకు వెళ్లకుండా కనెక్షన్ వివరాలకు ఫోన్, ఆధార్ నంబరుతో లింకు చేయొచ్చు. తర్వాత నుంచి బిల్లు వివరాలు మీ మొబైల్‌కే వస్తాయి.

విద్యుత్ ఆదా మార్గాలు : వివిధ విద్యుత్ ఉపకరణాల వినియోగం సమయంలో తక్కువ విద్యుత్ ఖర్చయ్యే విధంగా పాటించాల్సిన చిట్కాలు ఈ ఆప్షన్(ఎనర్జీ సేవింగ్ టిప్స్)లో ఉంటాయి.

యజమాని పేరు మార్పులు : ప్రస్తుతం ఉన్న చిరునామాలో మార్పులు చేసుకోవాలన్నా, అదనంగా విద్యుత్తు లోడు కావాలన్నా, మీటరును ఒకచోట నుంచి మరోచోటుకు మార్చుకున్నా ఇందులో తెలపవచ్చు.

## భార్య ఆత్మహత్య బెదిరింపులు కూడా క్రూరత్వమే.. ఛత్తీస్‌గఢ్ హైకోర్టు కీలక తీర్పు

భార్య పదేపదే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడం, మతం మారాలని ఒత్తిడి చేయడం భర్తపై మానసిక క్రూరత్వం కిందకే వస్తుందని ఛత్తీస్‌గఢ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి ప్రవర్తన విడాకులకు బలమైన కారణంగా నిలుస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు ఛత్తీస్‌గఢ్‌లోని బలోద్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తికి ఫ్యామిలీ కోర్టు మంజూరు చేసిన విడాకులను సమర్థిస్తూ ఉన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది.బలోద్ జిల్లాకు చెందిన దంపతులకు 2018 మే నెలలో వివాహమైంది. అయితే, పెళ్లయిన కొంత కాలానికే భార్య ఆత్మహత్య బెదిరింపులకు పాల్పడటం మొదలుపెట్టింది. పాయిజన్ తాగడం, కత్తితో పొడుచుకోవడం, కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకోవడం వంటి ప్రయత్నాలు చేసిందని, దీంతో తాను నిత్యం భయంతో బతకాల్సి వచ్చిందని భర్త 2019 అక్టోబర్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.జస్టిస్ రజనీ దూబే, జస్టిస్ అమితేంద్ర కిషోర్ ప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. క్రూరత్వం అంటే కేవలం శారీరక హింస మాత్రమే కాదని, భాగస్వామి మనసులో భయాన్ని కలిగించే ప్రవర్తన కూడా దాని కిందకే వస్తుందని కోర్టు అభిప్రాయపడింది. భార్య ఆత్మహత్య బెదిరింపుల కారణంగానే ఆమెను పుట్టింట్లో వదిలిపెట్టినట్లు భర్త విచారణలో అంగీకరించిన విషయాన్ని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది.

# పంచాయతీ బరిలో కొల్లూరు సుభద్ర

### అనిశెట్టిపల్లి 1వ వార్డు

### సభ్యురాలిగా నామినేషన్

తొలిసమయం, లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 05 : మండల పరిధిలోని అనిశెట్టిపల్లి గ్రామపంచాయతీ 1వ వార్డు అభ్యర్థిగా సిపిఐ పార్టీ బలపరిచిన కొల్లూరి సుభద్ర రాంబాబు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతు ఏ సమస్యనైనా నిక్కచ్చిగా నిజాయితీగా నిలదీసే సుభద్ర పంచాయతీ వార్డు సభ్యురాలుగా గెలిస్తే గ్రామ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని, అత్యధిక మెజార్టీతో కొల్లూరి సుభద్రను గెలిపించుకుంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం నాయకులు మెళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు ఇలా సాగారపు వెంకట నరసయ్య, సంగెం రాము, వెలిశాల రమణయ్య, కామ్రేడ్ మల్లన్న, ఆనంగి మురళి,వెలిశాల రణదీప్, డాక్టర్ కొల్లూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు..



# మద్యానికి బానిసలుగా మారకండి.



ఇనుగుర్తి సబ్ ఇన్స్పెక్టర్ గంగరాపు కరుణాకర్.

తొలిసమయం:ఇనుగుర్తి, డిసెంబర్,05: ఇనుగుర్తి మండల కేంద్రంలోని తెల్లవారు జామున తారాసింగ్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో గౌరవ ఎస్పీ డాక్టర్ శబరీష్ మహబూబాబాద్ గారి ఆదేశానుసారం, గౌరవ డిఎస్పి మహబూబాబాద్ గారి ఆధ్వర్యంలో, కేసముద్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ గారి పర్యవేక్షణలో ఇనుగుర్తి ఎసై గారు కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై మరియు గుడుంబా అమ్ముతున్న వారి వద్ద నుంచి మద్యాన్ని సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎక్కడ అక్రమాలకు పాల్పడిన , అక్రమ మద్యం అమ్మిన , ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేసిన అమ్మిన , వారిపై చట్టపర చర్యలు తీసుకోవడం జరుగుతుంది.విద్వేష ప్రచారాలు చేసిన శాంతి భద్రతల కి ఆట%శీ%కం కలిగించిన వారిపై కేసు నమోదు చేయడం జరుగును. ఈ కార్టన్ సెర్చ్ కార్యక్రమంలో కేసముద్రం మరియు నెల్లికుదురు సబ్ ఇన్స్పెక్టర్స్ క్రాంతి కిరణ్, రమేష్ బాబు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లింలదే కీలక పాత్ర



### దేశం కోసం శాస్త్రవేత్త అబ్దుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు వెలకట్టలేనివి : ముఫ్తీ యాకూబ్

తొలిసమయం, కొత్తగూడెం, డిసెంబర్ 05 : దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లింలదే కీలక పాత్ర అని జామియా మస్జిద్ ఇమామ్ మౌలానా ముఫ్తీ యాకూబ్ పేర్కొన్నారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ పరిధిలోనీ జామియా మస్జిద్ లో పవిత్ర శుక్రవారం సందరరేగా జరిగిన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో ముస్లింల పాత్ర ఎంతో ముఖ్యమైనదనీ , భారత స్వాతంత్ర్య సమరంలో హిందూ, ముస్లింల ఐక్యతే ప్రధాన శక్తి గా మారి బ్రిటిష్ పాలనను కూకటి వేళ్ళతో పెకలించాయని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లింలు రాజకీయంగా, సామాజికంగా, విప్లవ ,సాహిత్య, పత్రికా రంగంలో అనేక విధాలుగా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారనీ, 1857 తిరుగుబాటులో ముస్లిం సైనికులు, పండితులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారనీ , ఇందులో గొప్ప ఉలేమాలైన మౌలానా హిఫ్జుల్ రెహ్మాన్, షేక్. మేహేముద్ హాసన్, షేక్. హుస్సేన్ అహ్మద్ మదని లాంటి ఇంకా ఎంతో మంది ఉలేమాలు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య ఉద్యమంలో తమ జీవితాలను త్యాగం చేసారని, ముఖ్యంగా బ్రిటిష్ పాలనకు తలొగ్గని టిప్పుసుల్తాన్ లాంటి గొప్ప వ్యక్తి, అలాగే సిరాజుద్దౌలా, బహదూర్ షా జఫర్ , షౌకత్ అలీ మహమ్మద్ అలీ బ్రదర్స్ , ఖాన్ అబ్దుల్ గఫారే ఖాన్ (బుడా ఖాన్) అహింసా సిద్ధాంతంతో స్వాతంత్ర్య పోరాటం సాగించిన గొప్ప నాయకులని, స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించి గాంధీజీతో కలిసి ఎంతో మంది ఉలేమాలు ఆందోళన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని , జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు, అదుతేమైన వక్త, స్వతంత్ర ఆలోచనకర్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా వ్యవస్థను పటిష్టం చేశారని. శాస్త్రవేత్త అబ్దుల్ కలాం ఆజాద్ దేశం కోసం ఎన్నో రకాల ఆవిష్కరణలు చేసి ప్రపంచంలో దేశ ఖ్యాతిని చాటారనీ , దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన గొప్ప నాయకులు నేటి తరానికీ ఆదర్శమని, ఇస్లాంలో ఒక్క ప్రాణానికి కూడా అన్యాయం చేయడం, ముఖ్యంగా అకారణంగా చంపడం, అత్యంత పెద్ద పాపంగా చెప్పబడిందనీ, జీవం అల్లాహ్ ఇచ్చిన అమానత్ (అప్పగింపు), దానిని అన్యాయంగా తీసుకోవడానికి మనిషికి హక్కు లేదనీ , "భూమిపై ఉన్నవారిపై కరుణ చూపండి, ఆకాశంలో ఉన్న వాడు మీపై కరుణ చూపుతాడు" అంతిమ ప్రవక్త మహమ్మద్ ప్రవక్త (స.అ.సం) బోధనలకు అనుగుణంగా జీవితం గడపాలని, మన చుట్టూ ఉన్న వారి పట్ల ప్రేమతో మెలగాలని, అన్నార్తుల పట్ల దయా గుణాలు కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.

దిన పత్రిక
తొలి సమయం
శనివారం 06 డిసెంబర్ 2025

# మలైకా... గుండెలు కోస్తున్నావు ఎందుకిలా?



బాలీవుడ్ స్టార్ నటి మలైకా అరోరా అనగానే గుర్తుకు వచ్చేది.. అర్జున్ కపూర్. భర్త నుంచి విడిపోయి తనకన్న చిన్నవాడైనా బోనీ కపూర్ కుమారుడు అర్జున్ కపూర్ తో కొన్ని సంవత్సరాలుగా డేటింగ్ లో ఉంటున్న సంగతి తెలిసిందే. మలైకా అరోరా తన కంటే 12 ఏళ్లు చిన్నవాడితో ప్రేమలో పడింది.బాలీవుడ్ లో వీరిప్రేమ చాలా డిఫరెంట్. ఎన్ని విమర్శలు వచ్చినా వీరు మాత్రం కలిసే ఉంటున్నారు. సల్మాన్ ఖాన్ సోదరుడు అర్బాజ్ ఖాన్ ను వివాహం చేసుకుంది. అయితే ఏమైందో ఏమో.. 19 ఏళ్ల తర్వాత విడాకులు తీసుకుంది. వీరికి ఒక కుమారుడు కూడా ఉన్నాడు. ఇక మలైకా ఆ తరువాత బాలీవుడ్ యువ హీరో అర్జున్ కపూర్ తో డేటింగ్ చేస్తుంది. దాదాపు 5 ఏళ్లుగా అర్జున్ కపూర్ మలైకా అరోరా.. ప్రేమలో మునిగి తేలుతున్నారు. అంతే కాదు వీరు సహజీవనం చేస్తున్నారు. ఈ క్రమంలో పార్టీలు వేకేషన్స్ పలు ఫంక్షన్లకు కూడా హాజరవుతూ.. అక్కడి ఫోటోస్ షేర్ చేస్తూ అలరిస్తున్నారు.ఇదిలా ఉంటే.. లేటు వయసులోనూ ఈ భామ ఘాటు అందాలను ఆరబోస్తోంది. నెటిజన్స్ ను పెంచుకునేందుకు తన అందాల ఆరబోతతో కుర్రకారుకు కిక్కెక్కిస్తుంది. మలైకా అరోరా తాజాగా ఆమె ఇన్ స్టాగ్రామ్ వేదికగా పలు ఫోటోస్ ను షేర్ చేసింది. అందులో మలైకా స్కై బ్లూ డ్రెస్ లో మెరిసింది.ఈ డ్రెస్ లో ఈ భామ తన అందాలతో కుర్రకారు గుండెలో గుబులు పుట్టించేలా ఫోజులు ఇచ్చింది. ఇక మలైకా అరోరా క్లీవేజ్ ట్రీట్ థైస్ షోతో నెటిజన్స్ కు హాట్ ట్రీట్ ను ఇచ్చింది. ఈ ఫోటోస్ చూసిన నెటిజన్స్ లైక్స్ కామెంట్స్ పాస్ చేస్తున్నారు.మలైకా అరోరా ఏదో ఒక విషయంతో వైరల్ అవుతూనే ఉంటుంది. ముఖ్యంగా ఆమె గ్లామరస్ ఫోటో షూట్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.
ఎలాంటి ఫోటో పోస్ట్ చేసిన కూడా అందులో గ్లామర్ డోస్ అయితే హై రేంజ్ లో ఉండేలా చూసుకుంటుంది. ఇక ఐదు పదుల వయసులోనూ తన అందాలతో యువ హీరోయిన్లకు పోటీనిస్తూ.. వారికి చెమటలు పట్టిస్తోంది.

# బోల్డ్ సన్నివేశాలపై తమన్నా కామెంట్స్



మిల్కీ బ్యూటీ తమన్నా కెరీర్ ఆరంభించి రెండు దశాబ్దాలకు పైగా అయ్యింది. ఇన్నాళ్ల కెరీర్ లో తమన్నా ఎక్కువ శాతం హీరోల సినిమాల్లో రెగ్యులర్ కమర్షియల్ హీరోయిన్ గానే నటించింది. చాలా తక్కువ సందర్భాల్లో మాత్రమే ఆమె లేడీ ఓరియంటెడ్ సబ్జెక్ట్ ను ఎంపిక చేసుకుంది. ఈ మధ్య కాలంలో ఈమె కాస్త డిఫరెంట్ జోనర్ లో వెళ్తోంది.ఇటీవల ఒక వెబ్ సిరీస్ కోసం హాట్ రొమాంటిక్ సన్నివేశాల్లో నటించి అందరికి షాక్ ఇచ్చింది. ట్రైలర్ లో తమన్నా యొక్క బోల్డ్ సన్నివేశాలు చూసి చాలా మంది సిరీస్ గురించి మాట్లాడుకున్నారు. ఇప్పుడు అదే తరహాలో లస్ట్ స్టోరీస్ 2 తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం అందుతోంది.
ఇటీవల ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ బోల్డ్ సన్నివేశాల గురించి.. రొమాంటిక్ బెడ్ రూమ్ సన్నివేశాల గురించి మాట్లాడింది. తనకు అలాంటి సన్నివేశాలు చేయాలనే ఆసక్తి లేదు.. కానీ కథ మరియు స్క్రీన్ ప్లే డిమాండ్ చేయడం వల్లే చేయాల్సి వస్తుంది అన్నట్టు సమాధానం ఇచ్చింది. ఒక హద్దు మేరకు తాను బోల్డ్ సన్నివేశాల్లో నటిస్తాను అన్నట్లుగా పేర్కొంది. అంతే కాకుండా తన నుండి ముందు ముందు మంచి కంటెంట్ బేస్డ్ సిరీస్ లు మరియు సినిమాలు వస్తాయి అన్నట్లుగా అభిమానులకు హామీ ఇచ్చింది. ఇదే జోరుతో తమన్నా కొనసాగితే కచ్చితంగా వచ్చే పదేళ్ల పాటు కూడా తమన్నా హీరోయిన్ గా కంటిన్యూ అయ్యే అవకాశాలు ఉన్నాయి.
ప్రస్తుతం తమన్నా తెలుగు లో చిరంజీవికి జోడీగా భోళా శంకర్ సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. మరోవైపు తమిళంలో రజనీకాంత్ కు జోడీగా జైలర్ సినిమా లో కూడా నటిస్తోంది. మలయాళం లో కూడా స్టార్ కు జోడీగా నటిస్తోంది. ఇక హిందీ లో ఈమె సిరీస్ లు మరియు సినిమాలు వస్తూనే ఉన్నాయి.

# ముద్దుగుమ్మ అందాల బంతి ఆట



ముద్దుగుమ్మ అందాల బంతి ఆట తాజాగా ఈమె బాల్‌తో గేమ్ ఆడుతున్న ఫోటోలను షేర్ చేసింది. విభిన్నంగా ఈమె ఫోటో షూట్స్ ఉంటాయనే టాక్ ఎప్పటి నుంచో ఉంది. ఇండస్ట్రీలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన శర్వరి వాగ్ ఆ తర్వాత నటన వైపు అడుగులు వేసింది. నటిగా తక్కువ సమయంలోనే మంచి ప్రాజెక్ట్‌ల్లో ఛాన్స్‌ను దక్కించుకుంది. 2020లో అమెజాన్ ప్రైమ్ లో వచ్చిన ది ఫర్గాటెన్ ఆర్మీలో ఈ అమ్మడు నటించి మెప్పించింది. ఆ తర్వాత బంటీ ఔర్ బబ్లీ 2 తోనూ వాగ్‌కి మంచి గుర్తింపు దక్కింది. నటిగానే కాకుండా అందాల ఆరబోత విషయంలోనూ వాగ్‌కి మంచి గుర్తింపు దక్కడంతో ఆమెకు మరిన్ని సినిమాల్లో ఛాన్స్‌లు రావడం జరిగింది. ఆమె వెబ్ సిరీస్‌ల్లో నటించడం ద్వారా తన నటన ప్రతిభను కనబర్చే అవకాశాలు చాలానే వచ్చాయి. నా నుంచి మరిన్నీ సీతాకోకచిలుకలు! నటిగా వరుసగా సినిమాలు సిరీస్‌లు చేస్తూనే మరో వైపు సోషల్ మీడియా ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. సినిమాలతో వినోదాన్ని పంచుతూ ఉండే శర్వరి వాగ్ సోషల్ మీడియా ద్వారా అందాలను చూపించడంతోనూ వినోదాన్ని పంచుతుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటరాఉ. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్‌లో రెండు మూడు సినిమాలను చేయడంతో పాటు, వెబ్ సిరీస్‌లోనూ నటిస్తున్నట్లుగా తెలుస్తోంది. ముందు ముందు ఈమె మరిన్ని సినిమాల్లో నటించాలని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.




# లోకల్ టైటిల్‌తో సమంత హాలీవుడ్ డెబ్యూ?

ఎన్నో ఆశలు శాకుంతలండిజాస్టర్ అవ్వడం సమంతను తీవ్రంగా నిరాశపరిచిన సంగతి తెలిసిందే. కానీ ఇండియన్ వెర్షన్ సిటాడెల్‌తో అన్ని తప్పులను సరిచేయబోతోంది. ఫ్యామిలీమ్యాన్ సృష్టికర్తలు రాజ్ అండ్ డికె దర్శకత్వంలో ఈ క్రేజీ సిరీస్ ని అవెంజర్స్ ఫేం రస్సో బ్రదర్స్ నిర్మిస్తున్నారు. ఇంతలోనే సమంత ఓ ఆంగ్ల చిత్రాన్ని కూడా ప్రారంభించబోతోందని ఇటీవల ప్రచారం సాగింది. ఎట్టకేలకు ఈ సినిమా టైటిల్ కూడా రివీలైంది.
ఎన్ మురారి రాసిన అరేంజ్ మెంట్ ఆఫ్ లవ్ అనే నవల ఆధారంగా రూపొందనున్న ఈ చిత్రానికి చెన్నై స్టోరిఅనే టైటిల్ ని ఎంపిక చేసారు. ఇది హాలీవుడ్ సినిమా అని ప్రచారమవుతున్నా టైటిల్ మాత్రం లోకల్ గా ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రం ఇంగ్లీష్- తమిళం-తెలుగులో విడుదల కానుంది. ఇది ఇంగ్లీష్ రోమ్-కామ్. ఇందులో సమంత - వివేక్ కల్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఫిలిప్ జాన్ దర్శకత్వం వహిస్తారు. త్వరలో సెట్స్పైకి వెళ్లేందుకు సిద్ధమవుతోంది. మీడియా కథనాల ప్రకారం -చెన్నై స్టోరీ కథాంశం ఆసక్తికరం. తల్లి మరణించిన తర్వాత తన స్వస్థలమైన చెన్నైకి వెళ్లే యువకుడి చుట్టూ కథ తిరుగుతుంది. ఆ యువకుడు తన నుంచి దూరమైన తండ్రి కోసం వెతికే క్రమంలో ఒక మహిళ(సమంత)ను కలుస్తాడు ఒక ప్రైవేట్ డిటెక్టివ్ ని తన తండ్రిని కనిపెట్టేందుకు నియమిస్తాడు. అటుపై ఏం జరిగిందనేది తెరపై చూడాల్సిందే. నవలను వెండితెర అనువాదంగా మలుస్తున్నారు కాబట్టి ఈ సినిమాపై క్యూరియాసిటీ నెలకొంది.సమంతకు ఉన్న పాన్ ఇండియన్ అప్పీల్ -చెన్నై స్టోరి బిజినెస్‌కి పెద్ద సాయం కానుంది. సిటాడెల్ ఇండియన్ వెర్షన్ తో సమంత పేరు మరోసారి మార్మోగడం ఖాయం. అది కూడా చెన్నై స్టోరీకి అదనపు బలం. సమంత పలు భారీ చిత్రాలకు కమిట్ మెంట్లు ఇచ్చింది. ఇటీవల విజయ్ దేవరకొండ సరసన ఖుషిలో నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా త్వరలో విడుదల కావాల్సి ఉంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101